Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు
rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 115 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 9 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న ఎర్రచందనం ఏపీదే : పవన్





**తిరుపతి, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్ నుంచే వెళ్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యా వెల్లడించారు. పొరుగనున్న నేపాల్‌లో సైతం శేషాచల అడువుల్లో పెరిగిన ఎర్రచందనం పట్టుబడిందని తెలిపారు. శనివారం తిరుపతిలోని మంగళంలో ఎర్రచందనం గోడౌన్లను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిశీలించారు. గ్రేడ్ల వారీగా ఎర్రచందనం వివరాలను ఈ సందర్భంగా అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. అనంతరం ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లు విపరీతంగా ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందన్నారు. దీని విలువ రూ. 5 వేల కోట్లు ఉంటుందని స్పష్టం చేశారు. దాదాపు లక్షా 30 వేల ఎర్రచందనం చెట్లు నరికేశారని వివరించారు. స్మగ్లింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత మనపైనే ఉందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఎర్రచందనం చెట్లను మనమే కాపాడుకోవాలని అధికారులకు సూచించారు. అందుకోసం అధికారంలోకి రాగానే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా సీఎం పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు.

## విజయవాడలో ఐడియా & ఇన్నోవేషన్ కాంపిటిషన్ 2025



IDEA & INNOVATION COMPETITION
10-16 NOV 2025




ACHARYA NAGARJUNA UNIVERSITY, GUNTUR

**అమరావతి, (రాజధాని వార్తలు):** జాతీయ కేడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) – విజయవాడలో ఐడియా & ఇన్నోవేషన్ పోటీ (ఐఐసి) 2025 నిర్వహణ నవంబర్ 10 నుంచి 16 వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహణ, వివిధ ప్రాంతాల నుంచి హాజరుకానున్న 340 మంది కేడెట్లు. నేషనల్ కేడెట్ కార్ప్స్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ డైరెక్టరేట్ ఆధీనంలో, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, విజయవాడలో ఐడియా & ఇన్నోవేషన్ కాంపిటిషన్ 2025 నిర్వహించబడుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎన్‌సిసి డైరెక్టరేట్లకు చెందిన సుమారు 340 మంది కేడెట్లు ఈ జాతీయ స్థాయి పోటీలో పాల్గొని, "వికసిత్ భారత్ @ 2047" లక్ష్యానికి అనుగుణంగా తమ సృజనాత్మకత, నూతన ఆలోచనలు, సాంకేతిక ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఎస్.అబ్దుల్ నజీబ్‌బీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హజరు కానున్నారు. వీరితో పాటుగా రక్షణ, విద్య, యువజన వ్యవహారాల విభాగాల ఉన్నతాధికారులు పాల్గొంటారు. నూతన ఆవిష్కరణల ద్వారా యువతకు శక్తివంతమైన వేదిక ఐడియా & ఇన్నోవేషన్ కాంపిటిషన్ యువ కేడెట్లకు సృజనాత్మకతను, సమస్య పరిష్కార నైపుణ్యాలను దేశ నిర్మాణ దిశగా వినియోగించే అవకాశం కల్పిస్తుంది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన "ఆత్మనిర్భర్ భారత్" భావనను ప్రతిబింబిస్తుంది. ఒక వారంపాటు జరిగే ఈ కార్యక్రమంలో పలు వర్క్‌షాపులు, ఆవిష్కరణల ప్రదర్శనలు, ప్రెజెంటేషన్లు ఉంటాయి. కేడెట్లు సాంకేతికత, పర్యావరణం, రక్షణ, లాజిస్టిక్స్, వ్యవస్థాపకత వంటి రంగాల్లో వాస్తవ సమస్యలకు పరిష్కారాలను సూచించే ఆవిష్కరణలను ప్రదర్శిస్తారు. ప్రతి ఆవిష్కరణను నూతనత, సాంకేతిక విలువ, ఖర్చు తగ్గింపు, ప్రభావ సామర్థ్యం, సృజనాత్మకత వంటి ప్రమాణాలపై పరిశీలిస్తారు.

**ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మక ప్రాధాన్యం**

ఐఐసి 2025ని విజయవాడలో నిర్వహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇన్నోవేషన్, విద్య, యువశక్తి అభివృద్ధి రంగాల్లో పెరుగుతున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం రాష్ట్రం యువతలో సాంకేతిక ప్రతిభ, వ్యవస్థాపకత సామర్థ్యాన్ని పెంపొందించడానికి తీసుకున్న నిర్ణయాలను స్పష్టంగా చూపిస్తుంది. జాతీయ మిషన్లకు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ వైజ్ఞానిక ఆలోచన, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి దిశగా ముందంజలో నిలుస్తూ, దేశ ఇన్నోవేషన్ ఎకోసిస్టంలో తన స్థానం, పాత్రను బలోపేతం చేస్తోంది.

**దేశభక్తి ఉత్సాహానికి ప్రతీక**

ఐఐసి 2025 సందర్భంగా వివిధ ప్రాంతాల కేడెట్లు కలిసి పాల్గొనే సాంస్కృతిక కార్యక్రమాలు, పరస్పర సంభాషణ కార్యక్రమాల నిర్వహణ ఉంటుంది. ఇవి దేశంలోని భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. చివరిగా బహుమతుల ప్రధానోత్సవం, సాంస్కృతిక వేడుకలు, "బరాఖానా"తో ముగుస్తుంది. ఇది ఐఐసిలోని సహకార భావన, స్నేహభావం, జాతీయ ఏకతా స్ఫూర్తికి చిహ్నంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా నూతన ఆలోచనలను గుర్తించి ప్రోత్సహించడమే కాకుండా, కేడెట్లను హద్దులు లేని ఆలోచనలకు, సృజనాత్మక పరిష్కారాలను ప్రోత్సహిస్తుంది. ఇది స్వయం సమృద్ధి, బలమైన భారతదేశం దిశగా మరో అడుగు. కార్యక్రమ షెడ్యూల్ (10–16 నవంబర్ 2025): 10 నవంబర్: కెడెట్ల చేరుకోవడం, డాక్యుమెంటేషన్ & డ్రా ఆఫ్ లాట్స్ 11–14 నవంబర్: నిపుణుల వర్క్‌షాపులు & డైరెక్టరేట్ ప్రెజెంటేషన్లు 15 నవంబర్: తుది ప్రెజెంటేషన్లు, బహుమతుల ప్రదానం & సాంస్కృతిక సాయంత్రం 16 నవంబర్: కెడేట్లు స్వస్థలాలకు బయలుదేరడం.

## డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు




**న్యూఢిల్లీ :** భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు జరగనున్నాయి. మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి. ఈ తేదీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ శనివారం అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం తెలిపారని కేంద్రమంత్రి తెలిపారు. దీనికి సంబంధించి రిజిజూ తన X ఖాతాలో వెల్లడిం చారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగే నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం తాను ఎదురుచూస్తున్నానని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. గత సమావేశాల్లో లాగానే ఈసారి రాజకీయ వేడి రగిలే అవకాశం ఉంది. ఈ శీతాకాల సమావేశాలు 18వ లోక్‌సభకు మరింత కీలకమని, ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగి, కొత్త చట్టాలు రూపొందే అవకాశం ఉందని రిజిజూ చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు సఫలం కావాలని, ప్రజలకు మేలు చేకూర్చాలని ఆశిస్తున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.

## కుప్పంలో పలు ప్రాజెక్టులకు చంద్రబాబు శంకుస్థాపన





**అమరావతి, (రాజధాని వార్తలు):** పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నాం. ఎస్ఐబీపీల ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం తెలుపుతున్నాం. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నాం. డ్వాక్రా వ్యవస్థను ప్రారంభించాం....ఇప్పుడు ఆ వ్యవస్థ పెద్ద ఎత్తున ఆర్థిక కార్యాకలాపాలు నిర్వహించగలుగుతోంది. మెరుగైన జీవన ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలి. ఒకప్పుడు కుప్పం అత్యంత వెనుకబడిన ప్రాంతం.. ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇప్పుడు హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్‌విఎఫ్ సోయా, మదర్ డైరీ, E-Royce EV, ALEAP మహిళా పార్క్ వచ్చాయి. ఒకే రోజు ఏడు సంస్థలకు శంకుస్థాపన చేసుకున్నాం. కుప్పంలోని వివిధ ప్రాంతాల్లో ఈ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాం. హిందాల్కో సంస్థ మొబైల్, ల్యాప్‌టాప్, టెక్ పరికరాల భాగాల తయారీలో ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు కుప్పంలో రూ.586 కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఆదిత్య బిర్లా సంస్థ స్కిల్ డెవలప్మెంట్లో శిక్షణ ఇస్తుంది... దీని వల్ల స్థానిక యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయి. శ్రీజా డైరీ.. సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును. రూ.290 కోట్లతో ప్రాజెక్టు చేపడుతోంది. మహిళలకు ఉపాధి, పాడి రైతులకు ప్రయోజనం కలిగిస్తుంది. నాలుగు లక్షల లీటర్లను శ్రీజా డెయిరీ కొనుగోలు చేస్తుంది.. అలాగే స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది. ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ... డెయిరీ ప్రోటీన్ తయారీలో ప్రపంచ ప్రమాణాలను పాటించే సంస్థ. ఎగుమతుల హబ్‌గా కుప్పాన్ని తీర్చిదిద్దే స్థామర్థ్యం ఈ సంస్థకు ఉంది. గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను రూ.525 కోట్లు పెట్టుబడితో స్థాపించేందుకు కుప్పానికి వచ్చింది. ఎస్‌విఎఫ్ సోయా సంస్థ వంట నూనెల తయారీ, సోయా ప్రోటీన్ యూనిట్ ఏర్పాటు చేస్తోంది. 2 లక్షల మంది రైతులకు లాభం చేకూరుతుంది... దీని కోసం మొత్తం రూ.373 కోట్లు వ్యయం చేయనుంది. మదర్ డైరీ సంస్థ జ్యూస్, జాం, పల్ప్ యూనిట్‌తో పండ్ల రైతులకు ప్రపంచ మార్కెట్ పరిచయం చేస్తుంది... రూ.260 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. E-Royce EV సంస్థ ఎలక్ట్రిక్ ఆటోలు, బైకులు తయారు చేసే ఈ సంస్థ... అడ్వాన్స్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ కేంద్రాన్ని రూ.200 కోట్లతో కుప్పంలో ఏర్పాటు చేస్తోంది. ALEAP మహిళా పార్క్ ద్వారా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడేలా రూ.27 కోట్లతో 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పార్క్ అభివృద్ధి చేస్తోంది. అలీప్ నిర్మించే మహిళా శక్తి భవన్‌తో 4,000 మహిళలకు ఉపాధి, శిక్షణ లభిస్తుంది. ఈ కంపెనీల రాకతో ఈ ప్రాంతం ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి.

## కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

- 9 అడుగుల శ్రీ భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ
- వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లిన మంత్రి





**కళ్యాణదుర్గం, (రాజధాని వార్తలు):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణ, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్‌లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్‌కు శ్రీ భక్త కనకదాస సర్కిల్‌గా నామకరణం చేశారు. అంతకుముందు బైపాస్ సర్కిల్‌కు వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి నారా లోకేష్ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## పాట్నా చేరుకున్న మంత్రి నారా లోకేష్



**పాట్నా :** నారా లోకేష్‌కు స్వాగతం పలికిన బీజేపీ నేతలు. నారా లోకేష్ వెంట పాట్నా వెళ్లిన టిడిపి ఎంపీలు. మరికాసేపట్లో బీహార్ పారిశ్రామికవేత్తలు, బీహార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశాల్లో పాల్గొననున్న మంత్రి నారా లోకేష్.



**భక్త కనకదాస జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

# సర్వం శివమయం.. కార్తీక మాస వైభవం

**- రెండో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవానికి భారీగా వచ్చిన భక్తులు - కిటకిటలాడిన వి.ఆర్.సి మైదానం - వేడుకగా జరిగిన పండరీనాథ్ తులసీదళార్చన - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులు**










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని విఆర్‌సీ మైదానం భక్తి భావంతో ఉప్పొంగింది. ఆధ్యాత్మిక శోభతో పులకించింది. రెండో రోజు సాయంత్రం అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం సాగింది. ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ నృత్యాలతో సభా ప్రాంగణంలో ఆధ్యాత్మికతను పెంపొందించారు. ముందుగా వి.ఆర్. సి మైదానానికి చేరుకున్న శ్రీ తాండవ కాశీ క్షేత్ర తపోవన మఠాధిపతి సచ్చిదానంద సరస్వతి మహాస్వామి వారికి.. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, వేమిరెడ్డి కోటారెడ్డికి కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణ కుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా ఈ సందర్భంగా ఆకాశ దీపాన్ని వెలిగించారు. నాగేశ్వరస్వామికి అభిషేకం చేశారు. అనంతరం పండరీనాథ్ స్వామికి లక్ష మల్లెలు, లక్ష తులసీదళాలతో అర్చనాభిషేకాలు చేశారు. లక్ష దీపోత్సవ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అలాగే టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బిజెపి నాయకులు ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొని స్వామివార్ల ఆశీస్సులు అందుకున్నారు. ముఖ్య అతిథులను వేమిరెడ్డి దంపతులు శాలువాలతో సత్కరించికృతజ్ఞతలుతెలిపారు.

# మరోసారి చెబుతున్నా...నేను పాలకురాలిని కాను సేవకురాలిని

**- వారానికో రోజు ప్రజా విజ్ఞప్తులు స్వీకరించి సమస్యల సరిష్కారం కోసం కేటాయిస్తాను - ప్రతి వారం ఒక్కో మండలంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తాను - ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించడం కోసం ప్రతి మండల కేంద్రంలో కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాం - ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి నిత్యం గ్రీవెన్స్ నిర్వహిస్తూ వందల కొద్ది ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నాను - కోవూరు మండల ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటా యన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు మండలం లేగుంటపాడులో పార్టీ ఆదేశానుసారం ప్రజా సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా ఆమె ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. కోవూరు మండల పరిధిలోని కోవూరు, ఇనుమడుగు, లేగుంటపాడు, వేగూరు, మోడెగుంట, చెర్లోపాళెం, పోతిరెడ్డిపాళెం, పాటూరు తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వినతి పత్రాల రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి గ్రీవెన్స్ నిర్వహిస్తూ నిత్యం వందల కొద్ది ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నానన్నారు. పార్టీ ఆదేశానుసారం ఇకపై వారానికోరోజు ప్రతి మండలంలో ప్రజాదర్బార్ నిర్వహణ ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

స్థానిక నాయకులు వారానికో రోజు సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడాలన్నారు.

తాను నాయకురాలిని కానని ప్రజాసేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన సేవకురాలినని ఆమె తన ఎన్నికల నినాదాన్ని మరో సారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీసీలు కొల్లారెడ్డి సునీల రెడ్డి, నాగరాజు, వేగూరు సర్పంచ్ అమరావతి, టిడిపి నాయకులు కాటంరెడ్డి కృష్ణారెడ్డి, యాకసిరి వెంకటరమణమ్మ, పిచ్చుక మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులందరిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గేయం వందేమాతరం

**- దేశ చరిత్రలో వందేమాతరానికి ప్రత్యేక స్థానం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**
**- వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గీతాలాపన**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** స్వాతంత్ర్య సంగ్రామంలో భారతీయులను ఏకతాటిపైకి తీసుకొచ్చి స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహోన్నత దేశభక్తి గేయం వందేమాతరం అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వందేమాతరం గేయం ఔన్నత్యాన్ని కీర్తించారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అధికారులు, సిబ్బంది వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం దేశభక్తి గేయాన్ని ఆలపించి ఆ గేయం గొప్పతనాన్ని, కీర్తిని మరొకసారి గుర్తుకు తెచ్చుకుంటున్నట్లు చెప్పారు. వందేమాతరం గేయం భారతదేశ చరిత్రలో ఒక ధృడమైన మైలురాయిగా కలెక్టర్ చెప్పారు. యావత్ భారతజాతిని సంఘటితం చేసి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో వందేమాతరం గీతం కీలక భూమిక పోషించిందన్నారు. సమాజంలో నేటికీ ఈ వందేమాతరం స్ఫూర్తి అవసరమన్న కలెక్టర్, మతాలు వేరైనా, భాషలు వేరైనా మొదట మనమంతా భారతీయులమనే విషయాన్ని గ్రహించి, అందరూ ఐకమత్యంగా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

వందేమాతరం గీతాలాపన అనంతరం జిల్లా కలెక్టర్ సిబ్బంది అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో విజయకుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి తుమ్మా విజయకుమార్, మత్స్యశాఖ జేడి శాంతి, ఐఅండ్‌పిఆర్ డిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఇ శివశంకర్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అగర్వాల్ సమాజ్ కార్తీక పౌర్ణమి స్నాన యాత్ర




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** అగర్వాల్ సమాజ్ లకడీ కా పుల్ శాఖ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి (డుబ్కి పూనమ్) పావన సందర్భంగా బాసరలోని గోదావరి నదిలో స్నాన యాత్రను విజయవంతంగా నిర్వహించారు. ఈ పవిత్ర యాత్రలో మొత్తం 42 మంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సభ్యులందరూ ఉదయం 7 గంటలకు బస్సులో బాసరకు బయలుదేరారు. మధ్యాహ్నం బాసరకు చేరుకుని అందరూ గోదావరి నదిలో శ్రద్ధా భక్తులతో స్నానం చేసి, విద్యా దేవత అయిన శ్రీ సరస్వతి మాత ఆలయంలో దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. యాత్ర సందర్భంగా శాఖ తరపున అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనాలకు చక్కటి ఏర్పాట్లు చేశారు. యాత్ర వాతావరణం రోజంతా ఆనందంగా సాగింది. సభ్యులందరూ రాత్రి 7 గంటలకు తిరుగు ప్రయాణం ప్రారంభించి అర్ధరాత్రికి సురక్షితంగా వారి నివాసాలకు చేరుకున్నారు. ఈ యాత్ర విజయవంతం కావడంలో ఛైర్మన్ విజయ్ కుమార్ అగర్వాల్, యాత్ర కన్వీనర్ రాజీవ్ అగర్వాల్, అధ్యక్షులు సునీల్ కుమార్ అగర్వాల్, మంత్రి జై కుమార్ అగర్వాల్, సహ మంత్రి ముఖేష్ అగర్వాల్, కోశాధికారి అర్జున్‌లాల్ అగర్వాల్, గోవింద్ రామ్, ముఖేష్ మోడీ సహా ఇతర సభ్యులు విశేషంగా సహకరించారు. ఈ యాత్ర సభ్యులందరికీ ఆధ్యాత్మిక, ఆత్మీయ అనుభూతిని అందించింది.

# ఆధ్యాత్మిక సాధన లేనిదే జీవితం పరిపూర్ణం కాదు

**- ప్రతి వ్యక్తి భగవతత్వం తెలుసుకునేందుకు ప్రయత్నించాలి - దీపారాధన అజ్ఞాన నివృత్తికి శ్రేష్ఠమైన మార్గం - విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్షదీపోత్సవ దైవకార్యం నిరంతరం కొనసాగాలి - అనుగ్రహ భాషణం అందించిన శ్రీ తాండవ కాశీ క్షేత్ర తపోవన మఠాధిపతి సచ్చిదానంద సరస్వతి మహాస్వామి**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కార్తీక మాసంలో నిష్టగా స్నానం ఆచరించి ఉసిరి వృక్షం ఉన్నచోట దీప ప్రజ్వలన చేయడం అత్యంత శ్రేష్టమని శ్రీ తాండవ కాశీ క్షేత్ర తపోవన మఠాధిపతి సచ్చిదానంద సరస్వతి మహాస్వామి అన్నారు. నెల్లూరు నగరంలోని వి ఆర్ కళాశాల మైదానంలో వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్షదీపోత్సవ కార్యక్రమంలో ఆయన అనుగ్రహ భాషణం చేస్తూ పవిత్ర దీప ప్రజ్వలన పుణ్యకార్యంలో ప్రజలను భాగస్వాములను చేసి సామూహిక కార్యక్రమంగా మార్చిన వేమిరెడ్డి దంపతులను ఆయన ప్రశంసించారు. పవిత్ర పండరీపుర క్షేత్ర నమూనాను నెల్లూరు నగరంలో ప్రతిష్ట చేసి భక్త జనానికి దర్శన భాగ్యం కల్పిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిలను స్వామి వారు అభినందించారు. అజ్ఞానాన్ని నివృత్తి చేసుకోవాలంటే దీపారాధన మార్గమన్నారయన. ప్రతి వ్యక్తి భగవతత్వం తెలుసుకొనందుకు ప్రయత్నించాలని స్వామి వారు సూచించారు. ఆధ్యాత్మిక సాధన లేని జీవితం పరిపూర్ణం కాదన్నారు.

తమలోని ఆత్మచేతనాన్ని ప్రకాశింప చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ధార్మిక చింతన అలవర్చుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తెల్లవారుజామున 24 నిమిషాల సమయం దైవ ధ్యానంలో గడపడం ఎంతో శ్రేష్ఠమన్నారు. వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో కొనసాగుతున్న లక్ష దీపోత్సవ పవిత్ర కార్యం నిరంతరం కొనసాగాలని స్వాములవారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయన రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, శ్రీశైలం ఆలయ పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**- వృద్ధులు, దివ్యాంగులు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు**

**- కలెక్టరేట్‌లో లిఫ్ట్‌ను ప్రారంభించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కలెక్టరేట్‌కు నిత్యం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో నూతనంగా నిర్మించిన లిఫ్ట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు లిఫ్ట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. కలెక్టర్ ఛాంబర్ మొదటి అంతస్తులో ఉండడం వల్ల చాలామంది తనను కలిసేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. వారందరి కోసమే మంచి ఆలోచనతో ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 60ఏళ్లు దాటిన వృద్ధులు, అనారోగ్య కారణాలతో మెట్లు ఎక్కలేక ఇబ్బందులుపడుతున్న ప్రజలు, ఉద్యోగులకు ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో అత్యాధునిక టెక్నాలజీతో ప్రజలకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చి కలెక్టరేట్‌ను మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో విజయకుమార్, ఏవో తుమ్మా విజయకుమార్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వి.ఎస్.యూ పరిశోధక విద్యార్థి అన్నవరపు వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

**- పరిశోధన రంగంలో వి.ఎస్.యూ విశిష్ట ప్రగతి : వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ) కెమిస్ట్రీ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి ఏ.వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ లభించింది. కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ త్రివేణి పర్యవేక్షణలో "A NOVEL ONE-POT SYNTHESIS OF BENZOFUSED FIVE AND SIX MEMBERED HETEROCYCLIC SYSTEMS" అనే అంశంపై వెంకటేశ్వర్లు సమర్పించిన పరిశోధన గ్రంథానికి (థీసిస్) యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, డాక్టరేట్ సాధించిన వెంకటేశ్వర్లును, ఆయన పరిశోధన మార్గదర్శకురాలు డాక్టర్ పి.త్రివేణిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిశోధన రంగంలో విశిష్టమైన ప్రగతిని సాధిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు పరిశోధనల పట్ల మరింత ఆసక్తి చూపించి, నూతన ఆవిష్కరణలకు దారి తీసే విధంగా నిరంతరం శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ టి. త్రివేణి ప్రోత్సాహంతో ఈ పరిశోధన విజయవంతంగా పూర్తి కావడం అభినందనీయమన్నారు. పరిశోధకుడు అన్నవరపు వెంకటేశ్వర్లు భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపకులపతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.విజయ, కెమిస్ట్రీ విభాగ అధిపతి త్రివేణి, అధ్యాపకులు ఆచార్య టి. వీరారెడ్డి, డాక్టర్ వై. విజయ, పరిశోధక విద్యార్థులు వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నెల్లూరు నగరంలో కోటి సంతకాల సేకరణకు ప్రజల్లో విశేష ఆదరణ

**- నగరంలో కోటి సంతకాల సేకరణ లక్ష్యాన్ని పూర్తి చేసిన 5వ డివిజన్ నేతలు**

**- గడప గడపకు తిరిగి అవగాహన కల్పిస్తూ వేంగంగా లక్ష్యాన్ని పూర్తి చేస్తున్న నేతలు**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నెల్లూరు నగర నియోజకవర్గంలో విజయవంతం చేసిన 5వ డివిజన్ ఇన్‌చార్జ్ సానా సుబ్బారెడ్డిని డివిజన్ కో ఆర్డినేటర్ ఇబ్రహీం తో పాటు పలువురు వైసిపి నేతలను వైయస్ఆర్సీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కింద పూర్తి చేసిన 2 వేల పత్రులను వారు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు.

జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో వైఎస్ఆర్సిపి నేతలు ఉత్సాహంగా పనిచేసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేస్తుండడం సంతోషకరమని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజల నుంచి కూడా కోటి సంతకాలను సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుండడం అభినందనీయమని తెలిపారు. కోటి సం తకాల సేకరణ ఉద్యమ కార్యక్రమంతో ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోక తప్పదన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకులు

**- భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్న కావలి యువత**

**- ముఖ్య అతిధులుగా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు**







**కావలి, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా కావలి మండలంలో శుక్రవా రం నాడు మేర యువ భారత్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలో ఆర్ డి ఓ కార్యాలయం నుంచి బ్రిడ్జి సెంటర్ వరకు ఐక్యత పాదయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి,నెల్లూరు జిల్లా సెట్నెల్ సి.ఇ.ఓ ఏ నాగేశ్వరరావు, కావలి ఆర్ డి ఓ వంశీ కృష్ణ, ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి, కావలి మున్సిపల్ మేనేజర్ పవన్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు కందుకూరి సత్యనారా యణ, సివి సత్యం పాల్గొన్నారు. అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బీ, రహీం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అబ్దుల్ హలీం, ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న, పరివర్తన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రెహమాన్, మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, పాదయాత్రలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ యువత దేశ పురోగతికి ప్రధాన శక్తి అని, సర్దార్ పటేల్ చూపించిన ఐక్యత విలువలను నేటి తరానికి చేరవేయడం అవసరమని పేర్కొన్నారు. సమాజ సేవలో యువత మరింత చురుకుగా పాల్గొని దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

తదుపరి ఆర్ డి ఓ వంశీ కృష్ణ మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ ఏకీకరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత నిబద్ధత, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పాదయాత్ర ప్రజల్లో ఐక్యత, దేశభక్తి సందేశాన్ని వ్యాప్తి చేసింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరూ కలిసి వందేమాతరం పాటను పాడి దేశభక్తి స్ఫూర్తిని మరింతగా

# విఎస్‌యూ ఎస్టేట్ ఆఫీసర్‌గా డాక్టర్ కె.నీలంమణికంఠ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి యూనివర్సిటీ (వి.ఎస్.యూ) పర్యాటక నిర్వహణ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నీలమణికంఠను యూనివర్సిటీ నూతన ఎస్టేట్ ఆఫీసర్‌గా నియమించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం, శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో, డాక్టర్ కె. నీలంమణికంఠ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు చేతులమీదుగా ఈ నియామక ఉత్తర్వులను అధికారికంగా అందుకున్నారు. ఈ నియామకంతో డాక్టర్ నీలంమణికంఠ విశ్వవిద్యాలయం యొక్క స్థావర సంబంధిత వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించనున్నారు.

# సంపాదకీయం

## మారుతున్న ప్రపంచ దృశ్యంలో మోదీ

వర్తమాన ప్రపంచంలో మహా శక్తిమంతమైన నాయకులు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్. ఈ ఇరువురి నిర్ణయాలు అంతర్జాతీయ వ్యవహారాలను ప్రభావితం చేస్తాయి. ఈ కోవకు చెందిన మరో ఇద్దరు నాయకులు: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు. ఈ నాయకుల మాటలు, చర్యలు వారి వారి దేశాల సరిహద్దులకు ఆవల ఎల్లెడలా మంచిగానో చెడుగానో పర్యవసిస్తాయి. ఇటువంటి శక్తిమంతమైన నాయకుల సరసన తానూ ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నారు. ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తున్న అపూర్వ రాజనీతిజ్ఞుడు నరేంద్ర మోదీ అని ఆయన పార్టీ ఇప్పటికే ఘంటాపథంగా చెప్పుతోంది. అయితే యథార్థం భిన్నంగా ఉన్నది. భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణంలో, అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచే, చిన్నది. తలసరి ఆదాయం విషయంలో రష్యా, ఇజ్రాయెల్‌లతో పోల్చితే భారతీయుల తలసరి ఆదాయం చాలా చాలా తక్కువ. గణాంకాలను చూడండి (తొలి అంకె స్థూల దేశియోత్పత్తి పరిమాణంబీ రెండో అంకె తలసరి ఆదాయం. అన్ని అంకెలు అమెరికా డాలర్లలో): అమెరికా: 30.51 ట్రిలియన్‌బీ 89,000బీ చైనా: 19.23 ట్రిలియన్, 13,800; రష్యా: 2.54 ట్రిలియన్, 17,500బీ ఇజ్రాయెల్: 0.6 ట్రిలియన్, 54,000బీ ఇండియా: 4.19 ట్రిలియన్, 2,900. భారత్ ఆర్థిక వ్యవస్థ కంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ 7 రెట్లు, చైనా ఆర్థిక వ్యవస్థ 4.5 రెట్లు పెద్దవి. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థే కావచ్చు కానీ మన ప్రస్తుత స్థూల దేశీయోత్పత్తి రెట్టింపు కావడానికి పది సంవత్సరాల సమయం పడుతుంది. అప్పటికి అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థల పరిమాణం మరింతగా పెరుగుతుంది. చెప్ప వచ్చినదేమిటంటే స్థూల దేశియోత్పత్తిలో భారత్, అమెరికాల మధ్య అంతరం, అలాగే భారత్ చైనాల మధ్య అంతరం మరింతగా పెరుగుతుందేగానీ తగ్గే అవకాశం ఎంతమాత్రం లేదు. రష్యా, ఇజ్రాయెల్‌ల స్థూల దేశీయోత్పత్తి పరిమాణాలు చిన్నవేకానీ భారత్ తలసరి ఆదాయంతో పోలిస్తే రష్యా తలసరి ఆదాయం 6 రెట్లు, ఇజ్రాయెల్ తలసరి ఆదాయం 18 రెట్లు అధికంగా ఉన్నది. ఈ గణాంకాలు అన్నీ భారత్ ప్రస్తుత పాలకులకు మినహా ప్రపంచ నాయకులు అందరికీ తెలుసు సుమా! ప్రపంచ దేశాలు భారత్‌ను గౌరవిస్తున్నాయి, సందేహం లేదు. మనకు లభిస్తున్న గౌరవాదరాలకు కారణాలు ఏమిటి? మన ప్రజాస్వామ్యం, సముజ్వల చరిత్ర, పురాతన సంస్కృతి, ప్రపంచ శాంతి పరిరక్షణలో నిర్వహిస్తున్న పాత్ర, భారతీయ మార్కెట్ పరిమాణం, శక్తి సామర్థ్యాలు, అన్నిటికీ మించి అత్యధిక జనాభా ఉన్న సమాజం. అంతేగానీ ఒక అగ్రరాజ్యమనే భావనతో భారత్‌కు ఈ గౌరవాదరాలు లభించడం లేదు. ఇదొక నిష్ఠుర సత్యం. ఏ దేశమైనా ఇతర దేశాలతో సంబంధాల విషయంలో వాణిజ్యానికి అధిక ప్రాధాన్యమిస్తుంది. ప్రాంతీయంగా సుస్థిర శాంతిని కోరుకుంటుంది. 'మీరు మాకు మిత్ర దేశమైతే, పాకిస్థాన్ పట్ల తప్పకుండా విరోధ భావం చూపాలి' అన్న వైఖరితో భారత్ వ్యవహరిస్తున్నప్పటికీ తమ తమ వాణిజ్య ప్రయోజనాలకు అనుగుణంగా మాత్రమే అన్ని దేశాలు భారత్, పాకిస్థాన్‌లతో సంబంధాలు నెరపుతాయి. ఇది మనం విస్మరించకూడని వాస్తవం. వర్తమాన ప్రపంచంలో పెనుమార్పులు అనూహ్య వేగంతో సంభవిస్తున్నాయి. 2023లో జీ-20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సును భారత్ నిర్వహించింది. ఈ శిఖరాగ్ర సదస్సు ఒక వార్షిక కార్యక్రమం. ప్రతి సభ్య దేశమూ వరుసగా ఈ శిఖరాగ్రాన్ని నిర్వహిస్తుంది. మరుసటి సంవత్సరం ఈ సదస్సుకు ఏ సభ్య దేశం ఆతిథేయిగా ఉండాలో ముందటి సంవత్సరం శిఖరాగ్ర సమావేశంలోనే నిర్ణయిస్తారు. 2024లో జీ-20 శిఖరాగ్ర సదస్సును బ్రెజిల్ నిర్వహించింది. నవంబర్ 2025లో దక్షిణాఫ్రికాలో జీ-20 శిఖరాగ్ర సదస్సు జరగనున్నది. 2026 జీ-20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సు అమెరికాలో జరగనున్నది. ఇంతకూ జీ%-%20 శిఖరాగ్ర సదస్సును నిర్వహించడమనేది పెద్ద విషయం కాదు. అయితే మన దేశం మాదిరిగా ఏ సభ్య దేశమూ ఆ సదస్సు నిర్వహణ గురించి ఘనంగా ప్రచారం చేసుకోలేదు. జీ-20 కంటే జీ-8, జీ-7 కూటములు చాలా ముఖ్యమైనవి. ఇప్పుడు కొత్తగా జీ-2 ప్రభవించింది. జిన్‌పింగ్‌తో సమావేశానికి ముందు, తరువాత కూడా చైనా అధినేతకు తనతో సమస్థాయి హోదా సమకూరుస్తూ సమాదరంతో మాట్లాడారు. ట్రంప్ మాటలు డాంబికంగా ఉన్నాయి. జిన్‌పింగ్ మనసులో ఏమున్నదో ఎవరికీ తెలియదు. అంతుచిక్కని స్పందనలు ఆయనవి. బహుళధ్రువ ప్రపంచం గురించి భారత్ ఏమి చెప్పినప్పటికీ ప్రపంచంలో రెండే రెండు అగ్రరాజ్యాలు ఉన్నాయి. రష్యా వాటికి కొంచెం వెనుకగా ఉన్నది. నిన్నటిదాకా 'అమెరికా భద్రతకు పొంచి ఉన్న ముప్పు' ఒక్కసారిగా అంతర్ధానమయిపోయింది. అమెరికా, చైనాల మధ్య కొత్త 'స్నేహపూరిత' సంబంధాలతో క్వాడ్ ప్రాధాన్యం కోల్పోనున్నది. వాస్తవాలను మరింత నిశితంగా చూద్దాం: అరుదైన భూ ఖనిజాలు, సోయాబీన్ ఎగుమతులు, దిగుమతుల విషయంలో అమెరికా, చైనాల మధ్య ఒక మినీ వాణిజ్య ఒప్పందం కుదిరింది. టిక్-టాక్ వివాదాన్ని కూడా ఆ రెండు దేశాలు పరిష్కరించుకునే అవకాశమున్నదిబీ అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పదం ఇంకా సంప్రతింపుల దశలోనే ఉన్నది. నెలల తరబడి జరుగుతున్న చర్చలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదుబీ అమెరికా, చైనాల మధ్య సుంకాల సమరం జరిగింది (పరస్పరం ప్రతీకార సుంకాలు కూడా విధించుకున్నాయి). అయితే బుసాన్‌లో ట్రంప్, జిన్‌పింగ్‌ల సమావేశమనంతరం సాంకేతికతల బదిలీ, ఎగుమతులపై నియంత్రణలు, ఓడరేవుల చార్జీలతో వివిధ అంశాలపై రెండు దేశాలూ ఒక అంగీకారానికి వచ్చినట్టు కనిపిస్తోంది.

# ఘనంగా బాలల హక్కుల దినోత్సవం - అధికారులతో మమేకమైన విద్యార్థులు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా అధికారులతో విద్యార్థులు మమేకమయ్యారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ఉత్తర్వుల మేరకు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాలతో విద్యా శాఖ, ఐసిడియస్ ప్రాజెక్ట్ పెద్దాపురం సిడిపివో జి ఉష ఆధ్వర్యంలో సామర్లకోట పట్టణంలో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా మండల స్థాయి "అధికారులతో విద్యార్థులు ఒక రోజు" పేరుతో ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు ప్రజా పరిపాలనతో ప్రత్యక్ష పరిచయం, క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి తెలుసుకుంటూ ముందుకు సాగారు. తరగతి గది పౌర శాస్త్ర పాఠాలను వాస్తవ ప్రపంచ పాలనతో అనుసంధానించడంలో విద్యార్థులకు భవిష్యత్తులో సహాయపడుతుందనే ఉద్దేశ్యంతో ఈ మండల స్థాయిలో సందర్శనలు నిర్వహిస్తున్నామని సిడిపివో ఉష, ఎంఈవోలు వై శివరామ కృష్ణయ్య, పి పుల్లయ్యలు చెప్పారు. మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కార్యక్రమాల్లో భాగంగా జాతీయ గీతం "వందేమాతరం" గీతానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో ఉదయం ఈ కార్యక్రమం ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు జెండా ఊపి ప్రారభించారు. అనంతరం పట్టణంలో ఉదయం 10 గంటలకు పెద్ద పోస్టాపీసు సందర్శన, 10.45గంటలకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం సందర్శన, 11.00 గంటలకు వెలుగు కార్యాలయం సందర్శన, 11.30 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన, మధ్యాహ్నం 12 గంటలకు పోలీస్ స్టేషన్ సందర్శన చేపట్టి పరిపాలనా విధానాన్ని అధికారులను అడిగి విద్యార్థులు అవగాహన కల్పించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు మండల తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, సచివాలయం, 1:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం, 2 గంటలకు వ్యవసాయ పరిశోధన కేంద్రం కార్యాలయం సందర్శన చేపట్టి పలు అంశాలపై అధికారుల నుంచి విషయాలు నేర్చుకున్నారు. కాగా పాల్గొన్న విద్యార్థుల్లో ఇద్దరు విద్యార్థులను ఎంపికచేసి వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించనున్నట్టు సిడిపివో ఉష తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, ఎంపిడివో కె హిమ మహేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య, తహశీల్దార్ కె చంద్రశేఖర రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్లు సత్తర్ బీబీ, నిర్మల కుమారి, మంగాదేవి, ఉమాదేవి, నళిని, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ సమయంలో ఉత్తమ సేవలందించిన ఎస్ ఐ, వి ఆర్ ఓలకు ఘన సన్మానం

**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ సమయంలో ప్రజలకు విశిష్ట సేవలందించినందుకు ఎస్ ఐ వి ఆర్ ఓలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకురు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కల విజయలక్ష్మి ఆధ్వర్యంలో తుఫాను సమయంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించిన బోడసకుర్రు వీఆర్ ఓ చిట్టిబాబు, అల్లవరం ఎస్ ఐ సంపత్ కుమార్‌లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ తుఫాను సమయంలో రియాబిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి గ్రామంలో ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసి కష్టపడి పని చేశారని ఇటువంటి అధికారులు మరింత సేవా దృక్పథంతో పనిచేసి ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, ఓలేటి పరమేశ్వరరావు, ఐల నాగేశ్వరరావు, బొంతు పల్లం రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అడపా శ్రీను, మండల తెలుగు



యువత అధ్యక్షులు ముత్యాల బాబి, గ్రామ కమిటీ అధ్యక్షులు అరవ చంటి, రోళ్ళ శ్రీను, మొయిల గణపతి, చుట్టుకున్న నీలకంఠం, కొడమంచిలి సత్యనారాయణ, జల్లి రాధాకృష్ణ, రొక్కాల నాగేశ్వరరావు, ముత్యాల దుర్గారావు, బొంతు హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి బి ఆదిశంకరం, సచివాలయ ఉద్యోగులు, హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు భాషల్లో ప్రతిభా విద్యార్థుల ప్రతిభ




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్, జపనీస్, ఇంగ్లీష్ భాషలలో బేసిక్స్ వాక్యనిర్మాణం నేర్చుకుని బేసిక్స్ అన్నీ పాటల్లా పాడి 3 రోజుల్లో 6 భాషలు వాక్య నిర్మాణం నేర్చుకోవడం సాధ్యం అని తమ విద్యార్థులు నిరూపించారని ప్రతిభా విద్యా సంస్థల అధినేత ఎస్విజి ప్రకాష్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రతిభ పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలిగ్లోట్ ఆఫ్ ఇండియా, ఫ్రెంచ్ నవలిస్ట్ అయిన వెంకట్ పూలబాలను ఆరు భాషల శిక్షణ నిమిత్తం ఆహ్వానించామన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫ్రెంచ్ నవలిస్టు వెంకట్ పూలబాల మాట్లాడుతూ ఈ 3 రోజుల ఆరు భాషల శిక్షణా కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు చాలా చక్కగా నేర్చుకున్నారు. ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్ జపనీస్, ఇటాలియన్, ఇంగ్లీష్ భాషలను నేర్చుకున్న విద్యా ర్థులు భాషల ప్రకారం గ్రూప్స్‌గా ప్లకార్డ్స్ పట్టుకొని కెమెరా ముందుకు వచ్చి వేదికపై తమ భాషలను అద్భుతంగా ప్రదర్శించారు. ప్రతిభ విద్యా సంస్థల అధినేత ఎస్ వి వి జి ప్రకాష్ మాట్లాడుతూ దేశీయ భాషలతో పాటు ఇతర భాషలు నేర్చుకోవడం పట్ల ప్రేరణ, అవగాహన కల్పించడం ద్వారా ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్‌కు బలమైన పునాది ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పోలిగ్లోట్ ఆఫ్ ఇం డియా పూలబాలను అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ప్రతిభ కరస్పాండెంట్ సుధారాణి ప్రకాష్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్టోబర్ విప్లవం ప్రపంచ గతిని మార్చింది : చెక్కల రాజ్ కుమార్

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రపంచం గతిని అక్టోబర్ విప్లవం మార్చిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ అన్నారు. నవంబర్ 7 రష్యా విప్లవ దినోత్సవం, సిపిఎం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాలా సూరిబాబు అధ్యక్షతన శుక్రవారం సదస్సు నిర్వహించారు. దీనిలో ముఖ్య అతిథిగా రాజ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో మొట్టమొదటి దోపిడీ లేని సమాజం ఏర్పడిందన్నారు. కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడారన్నారు. భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని జాతీయం చేసి పేదలకు పంచిందన్నారు. పరిశ్రమలు కార్మికుల అధీనంలోకి వచ్చిందన్నారు. 1917 లో వచ్చిన రష్యా విప్లవంతో భారతదేశంలో అనేకమంది పైన ప్రభావం పడిందన్నారు. దానితో అనేకమంది విప్లవకారులు తయారయ్యారని, అందులో భగతసింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు ఉన్నారని తెలిపారు. స్వాతంత్ర వచ్చిన తరువాత భారతదేశం అభివృద్ధిలో పరిశ్రమలకు సహకారం అందించారని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం ప్రపంచంలో నాడు ఉండడం ప్రపంచం గతినే మార్చేసిందన్నారు.




అక్టోబర్ విప్లవ స్ఫూర్తిని మనం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. సిపిఎం జెండాను సీనియర్ సభ్యులు కూనిరెడ్డి నరసింహామూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతి కుమార్, సిరిపురపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, గరగపాటి పెంటయ్య, మహాపాతిన రాంబాబు, సిరిపురపు మరిడియ్య, గునురి రమణ, తెనాలా శ్రీను, స్నేహ, టి ఎల్ పద్మ, రత్నం, లక్ష్మి గంగ, రొంగల సుబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నడకుదురులో క్యాన్సర్ అవగాహనా ర్యాలీ




**కరప, (రాజధాని వార్తలు):** జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కరప మండలం నడకుదురులో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. నరసింహ నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, ముందస్తు స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స ప్రారంభించడం సాధ్యమని తెలిపారు. అనంతరం గ్రామంలోని "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమంలో పాల్గొని పంచాయతీ సిబ్బందితో పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.కె.వి.సుబ్బరాజు, జిల్లా మలేరియా అధికారి డా.ఐ.ప్రభాకర్, జిల్లా ఎన్‌సీడీ నోడల్ అధికారి డా.వి.అరుణ, కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.ఎంజాలిన్, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపడంపై కఠిన చర్యలు



**తిరుపతి, (రాజధాని వార్తలు):** రోడ్డు ప్రమాదాలను అరిట్టాలనే ముఖ్య ఉద్యేసంతో ఆధునిక పరికరాలను జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్. చేతుల మీదుగా జిల్లా పోలీసు కార్యాలయం నందు నూతన శ్వాస విశ్లేషక పరికరాలు పంపిణీని జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, మద్యం సేవించి వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడానికి, తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నూతన శ్వాస విశ్లేషక పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సాంకేతిక పరికరాలతో గ్రామీణ పోలీస్ స్టేషన్ నుండి నగర ప్రాంతాల వరకు ప్రతి పోలీస్ అధికారికి మరియు హైవే మొబైల్, రాత్రి గస్తీ తిరిగే వారికి కూడా ఇచ్చి నిరంతర తనిఖీలు జరిపి, త్రాగి వాహనం నడపే చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు అమలు చేయబడతాయి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సంజీవ్ ఎంటిఓ రాజశేఖర్ మరియు ప్రతి సబ్‌డివిజన్ నుండి ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు. పరికరాల పంపిణీ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణ రక్షణ పోలీస్ వారి మొదటి బాధ్యత. మద్యం సేవించి వాహనాలు నడపడం ఒక తీవ్రమైన నేరం. కొత్త బ్రెత్ అనలైజర్లు ఆధునిక సాంకేతికతతో ఉండటం వలన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత సమర్ధవంతంగా జరుగుతాయి. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ఈ పరికరాలతో తనిఖీలు నిర్వహిస్తారు ఎక్కడైనా త్రాగి వాహనాలు నడపడం, లేదా ఆకతాయి చేష్టలు చేయడం గాని జరిగితే సాంకేతిక పరమైన ఆధారాలతో కఠినమైన శిక్షలు అమలు పరిచే విదంగా చేయడం జరుగుతుందని ప్రజల సహకారంతో రోడ్డు భద్రతను మరింత ముందుకు తీసుకెళ్తామని జిల్లా ఎస్పి తెలిపారు.

# ఎక్కడైతే సేవ అవసరమో అక్కడ లయన్స్ క్లబ్ ఉంటుంది



**గూడూరు, (రాజధాని వార్తలు):** ఎక్కడైతే అవసరమో అక్కడ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎల్లూరు గోపాలకృష్ణ తెలిపారు. గవర్నర్ అధికార పర్యటనలో భాగంగా క్లబ్ సభ్యులు గూడూరు పట్టణంలో పలు సేవ కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం గూడూరు రెండవ పట్టణంలోని నర్సింగరావు పేటలో ఉన్న అంగనవాడి కేంద్రంలో శుక్రవారం లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎల్లూరు గోపాలకృష్ణ అధికార పర్యటన కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడి కేంద్రానికి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ దాతృత్వంతో ప్లేట్లు, గ్లాసులు మరియు వాశిలి రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి సహోదరి డాక్టర్ సుగుణమ్మ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ...ఎక్కడైతే సేవ అవసరమో అక్కడ లైన్స్ క్లబ్ ఉంటుందని, ముఖ్యంగా గూడూరు లైన్స్ క్లబ్ వారు నిత్యం పేదలకు నిర్వహించే సేవా కార్యక్రమాలు మరువలేనివని, ముఖ్యంగా విద్య వైద్యం అందించడంలో ముందుంటున్నారని తెలియజేశారు. అనంతరం గవర్నర్ దంపతులను, అలాగే టిడిపి మైనారిటీ నాయకులు రహీమ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ అక్కన రమణయ్య, కార్యదర్శి ఆర్.రవి చంద్రారెడ్డి, ట్రెజరర్ పి.వీరేంద్రనాథ్, ఏలూరు అరుణ, వాకాటి రామ్మోహనరావు, జగన్మోహన్, రీజనల్ చైర్మన్ ఆదర్శ కృష్ణమూర్తి, జూన్ చైర్మన్ ప్రసాద్, అంగనవాడి కార్యకర్త హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

# ఓటీటీ స్ట్రీమింగ్‌కి సిద్ధం అయిన కే- ర్యాంప్.. ఎప్పుడు, ఎక్కడంటే?




ఈ మధ్యకాలంలో చాలా సినిమాలు అలా థియేటర్లలో విడుదలవుతాయో లేదో ఇలా ఓటీటీలోకి వచ్చి ప్రేక్షకులకు మంచి ఎంటర్టైన్మెంట్ అందిస్తున్న విషయం తెలిసిందే. ఫ్యామిలీ, ఎమోషనల్, హారర్ , క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ ఇలా జోనర్ ఏదైనా సరే ఇంట్లో కూర్చొని ఫ్యామిలీతో సంతోషంగా సినిమా చూసే వీలు కల్పిస్తున్నాయి ఓటీటీ ప్లాట్ ఫారమ్స్. అంతేకాదు అటు నిర్మాతలు కూడా థియేటర్లలో తమ సినిమాను విడుదలకు ముందే ఓటీటీలకు సినిమా హక్కులను ఇచ్చేసి అటు భారీగా ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక ఇప్పుడు థియేటర్లలో సందడి చేయడానికి ఓటీటీలోకి రాబోతున్న మరో చిత్రం కే ర్యాంప్. కిరణ్ అబ్బవరం హీరోగా.. యుక్తి తరేజ హీరోయిన్‌గా రొమాంటిక్ లవ్ డ్రామాగా తెరకెక్కిన చిత్రం కే ర్యాంప్. జైన్స్ నాని తొలి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను బాగా మెప్పించింది. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్ కు సిద్ధమైంది. ఈ మేరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ అధికారిక ప్రకటన చేస్తూ ఒక పోస్టర్ పంచుకుంది. ప్రముఖ ఆహా ఓటీటీ ప్లాట్ఫామ్ ఈ సినిమా హక్కులను ఫాన్సీ ధరకు దక్కించుకోగా.. నవంబర్ 15వ తేదీ నుండి స్ట్రీమింగ్‌కి రాబోతున్నట్లు అధికారికంగా స్పష్టం చేసింది. థియేటర్లలో ప్రేక్షకులను అలరించిన ఈ సినిమా ఇటు ఓటీటీలో యువతను ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి. కే ర్యాంప్ సినిమా స్టోరీ విషయానికి వస్తే.. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) ధనికుల కుటుంబంలో జన్మిస్తాడు. కానీ పుట్టుకతోనే తల్లి కోల్పోవడంతో తల్లి లేదనే కారణంతో గారాబంగా పెంచుతారు తండ్రి కృష్ణ (సాయికుమార్). చిన్నతనం నుంచి చదువు, సంధ్యా లేకుండా కాలాన్ని వెల్లదీస్తూ ఉంటాడు. ఎన్ని విధాలుగా చెప్పినా కొడుకులో మార్పు రాకపోవడంతో మేనేజ్మెంట్ సీట్ కొని మరీ కేరళ పంపిస్తాడు కృష్ణ.

అక్కడ ఒక రాత్రి తాగి పడిపోయిన కుమార్ ఊపిరి అందక ఇబ్బంది పడుతుంటే.. ఆ సమయంలో ఊపిరి అందించి అతడికి ప్రాణం పోస్తుంది మెర్సీ జాయ్ (యుక్తి తరేజ). ఆమె కూడా కుమార్ చదివే కాలేజీలోనే చదువుతూ ఉంటుంది. అలా ఇద్దరు ప్రేమలో పడతారు. అయితే ఆమెకి పోస్ట్ ట్రోమాటిక్ సస్ట్రెస్ డిసార్డర్ అనే ఒక సైకలాజికల్ సమస్య ఉంటుంది. దీని లక్షణం ఎవరైనా ప్రామిస్ చేసి తప్పితే.. తాను చెప్పినట్టు చేయకపోతే వెంటనే చనిపోవడానికి కూడా సిద్ధమవుతూ ఉంటుంది. అలాంటి మెర్సీ అసలు మాట మీద నిలబడని కుమార్ ప్రేమలో పడుతుంది. అప్పటినుంచి కుమార్‌కి అసలైన కష్టాలు మొదలవుతాయి. మెర్సీ పిచ్చి భరించలేక ఆమెకు బ్రేకప్ చెప్పాలనుకుంటాడు.. ప్రతి చిన్న విషయానికి కుమార్‌ను టార్చర్ చేస్తూ ఉంటుంది. మరి ఈ టార్చర్ నుంచి కుమార్ బయటపడ్డారా? మెర్సీ పిచ్చితో కథ ఎలాంటి మలుపులు తిరిగింది? చివరికి మెర్సీ జబ్బు నయమైందా? ఇలా పలు విషయాలు తెలియాలి అంటే సినిమా చూడాల్సిందే.

# సైక్ సిద్ధార్థ్ టీజర్ రిలీజ్..




ఈ మధ్యకాలంలో సెన్సార్ బోర్డు ఎన్ని కోతలు విధించినప్పటికీ కూడా అటు దర్శకనిర్మాతలు ఏదో ఒక బూతు సన్నివేశాలను సినిమాలో పెట్టడం.. బూతు పదాలను వాడడం సహజం అయిపోయింది. ఒకప్పుడు బూతు మాట్లాడడం అంటేనే మహా పాపంగా భావించే కాలం నుండి నేడు సినిమాలలో కూడా ఈ పదాలను ఉపయోగించే స్థాయికి చేరుకున్నారు అంటే.. ఈ పదాలను ప్రజలు ఎంత అవలీలగా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ పదాలు వినడానికి కాస్త ఇబ్బందిగా ఉన్నా.. సినిమాలలో పదేపదే ఉపయోగిస్తూ.. చూసే ఒక వర్గం ఆడియన్స్‌కి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇకపోతే ఇలాంటి పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు చెప్పినా.. ఇవి సహజంగా వాడే పదాలే కదా అంటూ దర్శక నిర్మాతలు కూడా సమర్థించుకుంటున్నారు. అయితే ఇప్పుడు అలాంటి బూతు పదాలతోనే మనం ముందుకు రాబోతున్నారు నందు. ప్రముఖ హీరో నందు తాజాగా నటించిన చిత్రం సైక్ సిద్ధార్థ్.. తాజాగా హీరో క్యారెక్టరైజేషన్‌ను రివీల్ చేస్తూ టీజర్ విడుదల చేశారు. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నందు హీరో మాత్రమే కాకుండా రచన కూడా అందించారు. ఆసియన్ సురేష్ సంస్థలు నిర్మాణ భాగస్వామ్యం కాగా.. క్యాస్టింగ్‌లో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా తదితరులు నటిస్తున్నారు. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు. సినిమా విషయానికి వస్తే.. తాజాగా విడుదల చేసిన టీజర్‌లో హైదరాబాదులో ఉండే ఒక యువకుడి పాత్రలో నందు నటిస్తున్నట్లు చూపించారు. నగర వాతావరణం మనుషుల ప్రవర్తన చూసి విసిగిపోయిన సైకో తరహాలో మాటకు ముందు.. వెనుక బూతులు లేనిదే సంభాషణ చేయలేడు. స్నేహితుడైనా.. ప్రియురాలైనా.. ఈయన మాటలకు బెదిరిపోవాల్సిందే. యూత్‌ని టార్గెట్ చేయడమే ఈ కథ ప్రధాన ఉద్దేశంగా అనిపిస్తుంది. ఇకపోతే ఆర్టిస్ట్‌గా నందు మంచి పెర్ఫార్మర్ అయినప్పటికీ కనీసం ఫ్యామిలీతో కూర్చుని టీజర్ కూడా చూడలేనంత బూతులు ఇందులో పుష్కలంగా కనిపిస్తున్నాయి.

మరి దీనిపై ఇటు ఆడియన్స్‌లో అటు అభిమాను లలో ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి. ఇక నందు విషయానికి వస్తే.. తెలుగు, తమిళ్ భాషా చిత్రాలలో నటుడిగా నటించడమే కాకుండా.. డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు. నందు 2006లో వచ్చిన ఫోటో సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత ప్రేమించే రోజుల్లో, 100% లవ్, ఆటోనగర్ సూర్య, పాఠశాల, రభస, ఐస్ క్రీమ్ 2, పెసరట్టు, సవారి, సెహరి, బొమ్మ బ్లాక్ బస్టర్, ప్రసన్న వదనం వంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే కాకుండా హీరోగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు నందు. ఎప్పుడూ సంతోషంగా లేను. ఎప్పుడు విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించిన నందు మరో కొత్త సినిమాతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. మరి ఈ సినిమాతో నందు ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి. ఇకపోతే సింగర్ గీతామాధురిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.

# ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు



సాధారణంగా హీరోయిన్స్ అంటే కేవలం హీరోయిన్ పాత్రలకే పరిమితమవుతారు అనే అపోహ ఒకప్పుడు ఉండేది. కానీ ఆ అపోహలను ఇప్పుడు చాలామంది హీరోయిన్స్ బ్రేక్ చేస్తున్నారు. భిన్న విభిన్నమైన పాత్రలు పోషిస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. అవకాశం దొరకాలే కానీ తమ సత్తా ఏంటో చూపించడానికి సిద్ధం అంటున్నారు ఈ ముద్దుగుమ్మలు.. అలాంటి వారిలో ప్రథమ స్థానంలో నిలిచింది రష్మిక మందన్న. రష్మిక అదృష్టం ఎలా ఉందంటే.. కేవలం 11 నెలల్లోనే ఏకంగా ఐదు విభిన్నమైన పాత్రలు పోషించి, ఆ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. రష్మిక పాత్రల విషయానికి వస్తే.. పుష్ప 2 సినిమాలో శ్రీవల్లి పాత్రలో నటించి అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత ఛావా సినిమాలో యేసు భాయ్ పాత్రతో రాజసం ఉట్టి పడేలా.. రాజ్యాన్ని కాపాడే పాత్రలో నటించి మెప్పించింది. కుబేర సినిమాలో సమీరా పాత్రలో బిచ్చగాడికి సహాయం చేసే ఒక అద్భుతమైన పాత్రతో ఆకట్టుకుంది. ముఖ్యంగా హీరోయిన్ క్యారెక్టర్ లాగా కాకుండా ఒక విభిన్నమైన పాత్ర పోషించింది రష్మిక. ఆయుష్మాన్ ఖురానా హీరోగా వచ్చిన థామా సినిమాలో బేతాళ పాత్రతో భయపెట్టేసింది. ఇక ఇటీవల వచ్చిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలో ఇన్నోసెంట్ అమ్మాయి పాత్రలో నటించి ఆకట్టుకుంది. ఇలా ఒక్కో సినిమాతో ఒక్కో పాత్రను హైలైట్ చేస్తూ.. ఐదు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలు చేసి ప్రేక్షకులను అలరించింది రష్మిక. అంతేకాదు ఈ చిత్రాలన్నింటితో కూడా భారీ కలెక్షన్స్ వసూలు చేసింది. ప్రస్తుతం మైసా , రెయిన్బో వంటి చిత్రాలలో నటిస్తోంది రష్మిక. రష్మిక కెరియర్ విషయానికి వస్తే.. కిరిక్ పార్టీ అనే సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. కన్నడలోనే రెండు మూడు చిత్రాలు చేసింది. అంతేకాదు అక్కడే పలు యాడ్స్ చేస్తూ ప్రేక్షకులను అలరించిన రష్మిక.. తెలుగులో ఛలో సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ , సరిలేరు నీకెవ్వరు ఇలా వరుస చిత్రాలు చేసి ప్రేక్షకులను అలరిస్తోంది. రష్మిక వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండతో డేటింగ్ చేస్తోంది అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు రహస్యంగా ఇద్దరు నిశ్చితార్థం చేసుకున్నారు. కానీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. అయితే అప్పుడప్పుడు రష్మిక చేస్తున్న కామెంట్లు మాత్రం వీరిద్దరికి ఎంగేజ్మెంట్ అయిందనే విషయాన్ని పరోక్షంగా స్పష్టమయ్యేలా చేస్తోంది. ఇక అలాగే వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న ఉదయ ప్యాలెస్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోవడానికి సిద్ధమైనట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా ఈ జంట పై రోజుకు ఒక వార్త వినిపిస్తున్న నేపథ్యంలో వీళ్ళిద్దరూ అధికారికంగా స్పందించాలని అభిమానులు కూడా కోరుకుంటున్నారు.

# గ్లింప్స్ ఈవెంట్ తోనే రికార్డు కొట్టనున్న మహేష్- జక్కన్న



సోషల్ మీడియాలో ఇప్పుడు చర్చంతా సూపర్ స్టార్ మహేష్- దర్శకధీరుడు రాజమౌళి SSMB సినిమాపైనే ఉంది. సినిమా మొదలైనప్పటి నుంచి ఎలాంటి అప్డేట్లు పంచుకోని డైరెక్టర్ జక్కన్న ఈ నెలలో భారీ ఈవెంట్ ప్లాన్ చేయడంతో సినీ ప్రియుల చూపంతా ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ వైపే మళ్లింది. అందులోనూ నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ పోస్టర్ రిలీజ్ చేసి ఇండస్ట్రీ చూపంతా తన వైపునకు తిప్పుకున్నారు. ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజమౌళి తన సినిమాను అందరిలా కాకుండా భిన్నంగా చూపించాలనుకుంటారు. ప్రమోషన్స్ లోనూ డిఫరెండ్ చూపిస్తారు. ఇప్పుడు ఈ సినిమాకు కూడా అదే ఫాలో అవుతున్నారు. అందరూ పాటలకు, ట్రైలర్‌కు, ప్రీ రిలీజ్‌కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు. ఇది ఈ నెల 15న హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలోనే గ్రాండ్‌గా జరగనుంది. ఈ ఈవెంట్ కోసం భారీ సెటప్ ఏర్పాటు చేయిస్తున్నారు. ఇందులో గ్లింప్స్ కూడా వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే పనులు ప్రారంభమైపోయాయి. వేడుకకు 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తైన భారీ ప్లాట్ ఫామ్ సిద్ధం చేస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఈ రేంజ్‌లో ఈవెంట్ స్టేజ్ సెట్ చేయడం ఇదే తొలిసారి. ఈ ఘనత కూడా జక్కన్నకే దక్కనుంది. ఈ సెటప్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అంతేకాకుండా ఈ ప్రోగ్రామ్ జియో హాట్స్టార్ ఓటీటీ ప్లాట్ ఫామ్‌లో లైవ్ స్ట్రీమింగ్ కూడా కానుంది. ఇది కూడా ఒక రకమైన రికార్డే కానుంది. ఓ సినిమాకు సంబంధించి గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్ లైవ్ స్ట్రీమింగ్ అవ్వడం తొలిసారి. అయితే రాజమౌళి ఇప్పటికే అభిమానులకు హామీ ఇచ్చారు. ఈ నవంబర్‌లో భారీ సర్ ప్రైజ్ ఉంటుందని చెప్పారు. ఆయన చెప్పారంటే, చేస్తారంతే అనే నమ్మకం ఫ్యాన్స్‌లో కూడా ఉంది. నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్ విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ పోస్టర్ చూస్తేనే ఏదో గట్టిగా ప్లాన్ చేస్తున్నారని అనిపిస్తుంది. తెలుగులో ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని జానర్‌ను చూపించనున్నాడు. ఇక రానున్న వారంలో కూడా మరికొన్ని అప్డేట్లు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం మూవీటీమ్ క్లైమాక్స్ షూటింగ్‌లో బిజీ బిజీగా ఉంది. హీరోయిన్‌గా నటిస్తున్న ప్రియాంక చోప్రా కూడా హైదరాబాద్ వచ్చేసింది. కీలక పాత్రలపై సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. గ్లోబ్ ట్రాటర్‌గా ఇది పాన్ వరల్డ్ రేంజ్ రానుంది.

# 13వ డివిజన్ చింతా రెడ్డి పాలెం మెడికవర్ సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి స్వాగతం పలికిన స్థానిక ప్రజలు










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు చింతా రెడ్డి పాలెం 13వ డివిజన్, మెడికవర్ సెంటర్‌లో వై సి పి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో రచ్చ బండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి హాజరై లికోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రజలకు వివరించి ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం వైసిపి నేతలతో కలిసి.. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆ ప్రాంతంలోని దుకాణాలకు వెళ్ళి మెడికల్ కళాశాలలపై కూటమి ప్రభుత్వ కుట్రలను వివరించి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యాచరణను తెలియజేసి ప్రజల నుంచి సంతకాలు స్వీకరించారు. ఈ సందర్బంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రజలే నేరుగా వచ్చి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి.. తమ వంతు మద్దతు ఇస్తూ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈరోజు 13వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో చక్కగా నిర్వహించడం సంతోషకరమన్నారు.

పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ఊటు కూరు నాగార్జున ముందుండి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పార్టీ పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన సాగుతుందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందే పరిస్థితి లేకుండా పోయిందని, అలాగే నాడు నేడు కింద చివరిగా మిగిలిపోయిన పాఠశాలల అభివృద్ధి పనులను కూడా నిలిపివేశారని అన్నారు. ఈరోజు ఆరోగ్యశ్రీ బకాయిలు నిలిపివేయడంతో పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలు తీసుకొస్తే చంద్రబాబు నాయుడు వాటిని ప్రైవేటుపరం చేస్తూ తన ఎమ్మెల్యేలు, మంత్రులకు అమ్ముకుంటూ పేదవారికి ప్రభుత్వ వైద్యాన్ని దూరం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలకు ఆడబిడ్డ నిధి ఇస్తానని చెప్పి ఈరోజు ఆ ఆడబిడ్డ నిధిని కూడా పిపిపి మోడల్‌గా చంద్రబాబు నాయుడు మార్చేశారని అన్నారు.

నెల్లూరు నగరంలో మంత్రి నారాయణకు ప్రజలు 70 వేలకు పైగా మెజార్టీ ఇస్తే ఈరోజు నియంతృత్వపాలన సాగిస్తున్నా రని మండిపడ్డారు. నెల్లూరులో నేను చెప్పిందే వేదం నేను చెప్పిందే జరగాలి అన్న ధోరణిలో మంత్రి నారాయణ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మంత్రి నారాయణ చెప్పిన వారికే అడ్మిషన్లు ఇస్తున్నారని అన్నారు. ఇలాంటి నియంతృత్వ పోకడలతో సాగుతున్న పాలన పట్ల ప్రజలు ఎంతో విసిగిపోయి ఉన్నారని ఎంత త్వరగా ఎన్నికలు వస్తే మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంతో ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని లేదంటే ప్రజలే ఆ పార్టీలకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ సెక్రెటరీ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు ఉమా మహేష్, మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రవుఫ్, 14,3,53, డివిజన్ ఇన్‌చార్జ్‌లు గిరిరెడ్డి, నారాయణరెడ్డి, వెంగల్ రెడ్డి, వైసిపి నగర యువజన విభాగం అధ్యక్షులు యస్దాని, వైసీపీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లోని చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

## - ప్రతి బిడ్డ సంరక్షణను ఒక బాధ్యతగా భావించండి - ఐసిడిఎస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో చేపడుతున్న పలు కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషణ అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సిడిపివోలు, సూపర్‌వైజర్లు ఒక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రతి చిన్నారిపై వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా బరువు, ఎత్తు నమోదు చేయాలన్నారు. చిన్నారుల వయస్సు తగ్గ ఎత్తు, బరువు ఉండేలా చూడాలన్నారు. బలహీనంగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారి తల్లిదండ్రులను కలిసి మాట్లాడాలని, వైద్యులను తీసుకెళ్లి చూపించాలన్నారు. మనం చేసే పని పట్ల నిబద్ధత ఉండాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఏ ఒక్క మహిళకు అన్యాయం జరిగినా ఊరుకోనే ప్రసక్తే లేదు. మహిళలు, చిన్నారుల పట్ల లైంగిక వేధింపులు, అత్యాచారాలు, గృహహింసలు మొదలైన క్రూరమైన చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు.

సమావేశంలో వన్ స్టాప్ సెంటర్ పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఏ మహిళకు కూడా అన్యాయం జరగ కుండా, న్యాయం కోసం మనల్ని సంప్రదిస్తున్న మహిళలకు రక్షణగా, భరోసాగా నిలవాలన్నారు. వన్‌స్టాప్ సెంటర్‌లో కౌన్సి లింగ్ ఇచ్చినా తీరు మారకపోతే చట్టప్రకారం ముందుకెళ్లాల న్నారు. మహిళల పట్ల ఎవరు తప్పుచేసినా శిక్షలు అనుభవిం చాల్సిందేనని చెప్పారు. లీగల్ కౌన్సిలర్లు, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్, బాలల సంరక్షణ అధికారి సురేష్, నోడల్ అధికారి అనూరాధ, లీగల్ కౌన్సిలర్ ప్రియాంక, వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ షేక్. షెహనాజ్, కౌన్సిలర్ ప్రశాంతి, చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్ దుర్గా, శిశుగృహ మేనేజర్ లక్ష్మీ, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల యుగంధర్ మానవతా హస్తం

## - ముంపు బాధిత విద్యార్థులకు అండగా.. ఆపద్బాంధవుడిగా నిలిచిన నేత

## - నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ - చిన్నారులతో సహపంక్తి భోజనం





**ఖమ్మం, (రాజధాని వార్తలు):** ఇటీవల అకాల వర్షాల ప్రభావంతో జలగం నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ముంపునకు గురై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవనం నీటిలో మునిగిపోవడంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి స్కూల్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చమని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి పాఠశాలను అరెంపులలోని మహమ్మదీయ కాలేజీ వద్దకు తరలించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, స్థానికుల మన్ననలు పొందింది. ఆ సందర్భంలో పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల అవసరాన్ని కూడా గుర్తించారు. ఆ అవసరాన్ని తీర్చడానికి ముందుకు వచ్చినవారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్.

**తుమ్మల యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

డాక్టర్ తుమ్మల యుగంధర్ వరదల కారణంగా నష్టపోయిన విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో నోట్ బుక్స్ అందజేశారు. ఆయన ఆప్యాయతకు కృతజ్ఞతగా పాఠశాల యాజమాన్యం యుగంధర్‌ని పాఠశాలకు ఆహ్వానించింది. శుక్రవారం ఆయన పాఠశాలకు వెళ్లి విద్యార్థులను స్వయంగా పలకరించారు. తుమ్మల యువసేన తరపున 250 స్కూల్ బ్యాగ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఒక్కొక్కరితో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాల పెంపుకు సూచనలు చేశారు. పాఠశాల వాతావరణంలో ఉత్సాహం నింపుతూ యుగంధర్ మాటలు పిల్లల్లో కొత్త ఆశను నింపాయి. సేవే ధర్మమని ఆయన ప్రవర్తనతో చూపించారు.

**మాటల్లో కాదు, మానవత్వంలో మమకారం**

పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన యుగంధర్ పిల్లలకు మానవత్వ పాఠం నేర్పారు. భోజన సమయంలో పిల్లలతో ముచ్చటిస్తూ వారి కలలను తెలుసుకున్నారు. "మీరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలి" అని ప్రోత్సాహపరిచారు. ఆయన సాన్నిహిత్యం చూసి పిల్లలు ఆనందంతో కళకళలాడారు. ఉపాధ్యాయులు, యాజమాన్యం ఆయన వినమ్రతను ప్రశంసించారు. స్థానికులు కూడా ఆయన సానుభూతి దృష్టిని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని యుగంధర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భం పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనే అభిప్రాయం వ్యక్తమైంది.

**"చదువు మీకు ఆయుధం - భవిష్యత్తు మీ చేతుల్లోనే"**

విద్యార్థులతో మాట్లాడుతూ యుగంధర్ "మీకు ఏం కావాలన్నా, నా సహాయం మీతో ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. "పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తేవాలి" అని పిలుపునిచ్చారు. ఆయన మాటలు విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపాయి.

"విద్యే మన జీవితానికి పునాది, మీరు చదువులో రాణించాలి" అని సూచించారు. పాఠశాల యాజమాన్యం ఆయన సహాయానికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ప్రజలు కూడా ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. యుగంధర్ సందర్శన విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించింది. పాఠశాల ఆనంద వాతావరణంలో మార్మోగింది.

# వికటించిన వాట్సాప్ వైద్యం

## - వైద్యం అందక గుండెపోటుతో వచ్చిన వ్యక్తి మృతి






**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విధుల్లో ఉండాల్సిన వైద్యులు అందుబాటులో లేక గుండెపోటుతో వచ్చిన వ్యక్తి మృతి చెందాడు. సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబీకులు ఆరోపణల ప్రకారం వైద్యుల నిర్లక్ష్యం వల్ల వ్యక్తి గుండెపోటుతో మృతి చెందినట్టు తెలుస్తోంది. సామర్లకోట ఉప్పు వారి వీధికి చెందిన మలిరెడ్డి చక్రం (59) గుండెపోటుకు గురి కాగా అతనిని బంధువులు సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డ్యూటీలో ఉండవలసిన వైద్యులు అందుబాటులో ఉండకపోగా సిబ్బందితో వాట్సాప్‌లో వైద్యం అందించడంతో పరిస్థితి విషమించి, సకాలంలో వైద్యం అందక మలిరెడ్డి చక్రం మృతి చెందాడు. ఆస్పత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో తీసుకు వచ్చిన వారి పట్ల ఇలా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవరించడం ఏమిటని కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు.

స్థానిక ఆసుపత్రిలో రాత్రి సమ యాల్లో వైద్యులు అందు బాటులో ఉండటం లేదని, ఉద్యోగం కంటే వారికున్న సొంత క్లినిక్‌లకే ప్రాధాన్యతనిస్తున్నారనే ఆరోపణలు ఈ సందర్భంగా వినిపించాయి. కాగా గుండెపోటుతో మృతి చెందిన చక్రంను ఆసుపత్రిలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్ సందర్శించి వివరాలు సేకరించారు. అలాగే బంధువుల ఆరోపణల మేరకు స్థానిక ఎస్ఐ ఆసుపత్రిలో సిబ్బందిని ఆరాతీశారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలి



**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల టెట్ మినహాయింపుపై ఇప్పటికే సుప్రీంకోర్టులో ఎస్టియు రివ్యూ పిటిషన్ వేసిందని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయాలని ఈ విషయమై విద్యాశాఖ మంత్రి ముఖ్యమంత్రి చొరవ చూపాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు, ఫ్యాప్టో చైర్మన్ ఎల్.సాయి శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, అల్లవరం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై చర్చించారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఆర్థిక బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని, సర్వీస్ రూల్స్ పరిష్కరించి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. 11వ పిఆర్‌సి బకాయిలు పెండింగ్‌లో ఉన్న ఇతర బకాయిలు చెల్లించాలని 12వ పిఆర్సి కమిషనర్ ను నియమించాలని 30% ఇంటీరియమ్ రిలీఫ్ (ఐఆర్) ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2027లో జరగబోయే ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికలలో ఫ్యాప్టో పక్షాన లంకలపల్లి సాయి శ్రీనివాస్ శాసన మండలిలో ఉపాధ్యాయుల పక్షాన సమస్యల వాణిని వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతంశెట్టి దొరబాబు, సరిదే సత్య పల్లంరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాగిరెడ్డి శివప్రసాద్, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నంద్యాల గురు నాయుడు, రత్నంరాజు జిల్లా నాయకులు తోట బాలకృష్ణ, యాళ్ల జ్యోతికుమార్, ప్రభాకర్, కోలా వెంకట శ్రీనివాస్, రాజేష్, చిన్నం రాంబాబు, శ్యామలరావు, దివాకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా అవతారమెత్తిన కలెక్టర్

## - విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం







**గంట్యాడ, (విజయనగరం), (రాజధాని వార్తలు):** ఆయన జిల్లాకు సర్వో న్నతాధికారి. మొత్తం యంత్రాంగాన్ని శాసించే అత్యుత్తమ ఉన్నతాధికారి. అయినప్పటికీ ఒక సామాన్య వ్యక్తిలా విద్యార్థులతో బాటు క్యూలో నిల్చొని భోజనం పట్టుకున్నారు. వారితో కలిసి నేలపైనే కూర్చొని భోజనం చేశారు. ఆయనే జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి. ఈ అరుదైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి శుక్రవారం గంట్యాడ మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ముందుగా తరగతి గదిలోకి వెళ్లి ఆంగ్ల ఉపాధ్యాయుడు డిజిటల్ స్క్రీన్ ద్వారా చెబుతున్న పాఠాన్ని విన్నారు. అదే పాఠాన్ని తాను కూడా కొంతసేపు విద్యార్థులకు బోధించారు. విద్యార్థులతో ముచ్చటించి వివిధ అంశాలపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తాను కూడా విద్యార్థులతో కలిసి క్యులైన్లో నిల్చొని పల్లెంలో భోజనం పట్టుకున్నారు. వారితో కలిసి నేలపైనే కూర్చొని భోజనం చేశారు. ఆహారాన్ని రుచికరంగా తయారు చేయాలని, విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డి.ఈ.ఓ యు.మాణిక్యంనాయుడు, తాహసీల్దార్ నీల కంఠేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా "వందేమాతరం గేయం" 150 వ వేడుక




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనముగా వందేమాతరం గేయం 150 వసంతాల పండగ జరుపుకున్నారు. ఉదయం 10 గంటల సమయంలో విద్యార్థులందరినీ అసెంబ్లీ చేసి వలయాకారంలో నిలబెట్టి వందేమాతరం గేయం సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా మధ్యలో 150 సంఖ్య ఆకృతిలో విద్యార్థులను కూర్చుని పెట్టడం మరింతగా ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థినీలకు వ్యాచరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభోత్సవ ఉపన్యాసాన్ని ప్రొజెక్టర్ ద్వారా లైవ్ ప్రోగ్రాం విద్యార్థులకు చూపించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఏడు మద్యం సీసాలతో ఒకని అరెస్ట్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో జరిపిన దాడిలో ఒక వ్యక్తిని ఏడు మద్యం సీసాలతో ఎక్సైజ్ సిబ్బంది శుక్రవారం పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. దత్తిరాజేరు మండలంలోని వివిద గ్రామాలలో ఎక్సైజ్ సిబ్బంది ధాడులు నిర్వహించగా, దత్తి గ్రామంలో 7 మద్యం సీసాలతో పి.అప్పన్న అనే వ్యక్తి పట్టుబడ్డాడు. ఈ మేరకు అప్పన్న పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఎస్.ఐలు పి. నరేంద్ర కుమార్, పి.శాంతి లక్ష్మి, హెచ్.సి.లు ఎం.డి.జె భాషా, పి.బి.ఎస్.వి.ఆర్. రాజు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఘనంగా 'వందే మాతరం' 150వ వార్షికోత్సవం

## - సామూహిక గీతాలాపనతో మార్మోగిన ప్రాంగణం








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** "వందే మాతరం" గీతం ఆవిర్భవించి 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, నెల్లూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) ప్రాంగణంలో శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. వారి గీతాలాపనతో క్యాంపస్ ప్రాంగణం దేశభక్తితో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "వందే మాతరం" గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని జ్వలింపజేసిన ఒక అజరామర గీతమని కొనియాడారు. బంకిమ్ చంద్ర చట్టర్జీ కలం నుండి జాలువారిన ఈ గీతం, భారతమాత కీర్తి ప్రతిష్ఠలను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఈ గీతం మనందరిలో దేశప్రేమ, ఐక్యత, త్యాగస్ఫూర్తి వంటి ఉన్నతమైన విలువలను పెంపొందిస్తుందని ఉపకులపతి పేర్కొన్నారు. విద్యార్థులు ఈ ఆదర్శ విలువలను తమ జీవితాల్లో అలవర్చుకుని, దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్. మధుమతి, ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయ శంకర్, డాక్టర్ ఆర్ వి ఎస్ ఎస్ నాగభూషణ రావు, డాక్టర్ సిహెచ్ ప్రసూనా మరియు వివిధ విభాగాల డీన్లు, ప్రొఫెసర్లు, అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలానికి వెయ్యిమందికి తక్కువ కాకుండా ఉపాధి పని : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రతిరోజూ మండలంలో కనీసం వెయ్యి మందికి తక్కువ కాకుండా ఉపాధి పనులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలుపై శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సమావేశమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పనుల వేగాన్ని పెంచాలని, పనిలో పాల్గొనే వేతనదారులను సంఖ్యను గణనీయంగా పెంచాల్సి ఉందని చెప్పారు. ముఖ్యంగా తక్కువ ప్రగతి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి, పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. వందరోజుల పనికల్పనలో వెనుకబడిన మండలాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపడాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో ఫారం పాండ్స్ పనులను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. వచ్చేవారం నాటికి కనీసం 20 శాతం పనులనైనా మొదలు పెట్టాలని ఆదేశించారు. హార్టీకల్చర్, అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ పనులకు ప్రతిపాదనలు సిద్దం చేసి, 12వ తేదీ తరువాత ఆమోదం తీసుకోవాలని సూచించారు. ఈ వారాంతానికి ఈ కెవైసి పనులను 95 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సరాసరి వేతనం పెంచేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకోవాలని, వారానికి కనీసం 10 రూపాయలైనా పెరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి ఎస్.శారదాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# భాషా ఆధారిత పరిశోధనలకు "సాయి గౌతమి" విద్యార్థులు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని మధుపాడ గ్రామంలో గల సాయి గౌతమి హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు భాషా ఆధారిత పరిశోధనలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు శుక్రవారం తెలిపారు. వరంగల్ ఎన్ఐటికి చెందిన అమృత ఆధ్వర్యంలో ఒక భాషా ఆధారిత పరిశోధన కార్యక్రమం తమ విద్యార్థులు విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. ఈ పరిశోధన విద్యార్థులు భాష నేర్చుకునే విధానాలను అధ్యయనం చేయడమే లక్ష్యం కాగా, ఇది విద్యా రంగానికి విలువైన సూచనలను అందిస్తుందన్నారు. ఈ పరిశోధనలకు సాయి గౌతమ్ స్కూల్ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు కోలా మహేష్ సంపూర్ణ సహకారం అందించి, పరిశోధనను సమర్థవంతంగా ముందుకు నడిపించారన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనకు తమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆనందంగా ఉందని, మా విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ప్రేరణగా నిలుస్తుందన్నారు.

# సైబర్ మోసగాళ్ళు ఉన్నారు.... జాగ్రత్త : ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సైబర్ మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కె.కిరణ్ కుమార్ నాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఈ విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటీవల జరిగిన సంఘటనను ఉదహరిస్తూ డిజిటల్ అరెస్టుల పేరిట బొబ్బిలిలో ఓ ఉపాధ్యాయుని వద్ద నుంచి సైబర్ నేరగాళ్లు 22.50 లక్షలు కాజేశారని, దానిని బొబ్బిలి పోలీసులు చాకచక్యంగా చేదించారని ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు విద్యార్థులకు చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. డిజిటల్ అరెస్టులు పేరిట ఎటువంటి కాల్స్ వచ్చిన తమకు ముందస్తుగా సమాచారం అందజేయాలన్నారు. ఆన్లైన్లో తెలియని లింకులు ఓపెన్ చేయొద్దని, తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయొద్దని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్‌కు బానిసలు కావద్దని అన్నారు. గంజాయి ఆనవాళ్లు ఎక్కడ కనిపించినా పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భరత జాతి గర్వించదగ్గ గేయం వందేమాతరం : నారాయణ గ్రూప్స్ జిఎం వి బి ఆర్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** యావత్ భారతదేశం గర్వించదగ్గ గేయం వందేమాతరమని, గేయాన్ని రచించిన బకిం చంద్ర చటర్జీ చిరస్మరణీయులని నారాయణా విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రామలింగాపురం నందుగల నారాయణ కాన్సెప్ట్ స్కూల్‌లో వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులతో వందేమాతరం గీతాలాపాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు ఏకకంఠంతో గేయాన్ని ఆలాపిస్తూ తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమానికి నారాయణ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సమైక్యతను చాటే వందేమాతరం గేయాన్ని రచయిత బకిం చంద్ర చటర్జీ రచించడం జరిగిందన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఉద్యమకారులకు స్ఫూర్తినిస్తూ సామాన్యులను సమరయోధులుగా ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ సందర్భంగా బకిం చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్కూల్ ఏజీఎం లినరేంద్ర రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులు అందరూ ఇకమత్యంతో మెలగడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని తెలిపారు. వందేమాతరం గేయం స్వాతంత్ర సమరయోధులకు మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్స్ వెంగళరావు, సోనీ, అకాడమిక్ డీన్లు రాఘవేంద్ర, వినీల్ గారు, వైస్ ప్రిన్సిపాల్స్ వెన్నెల, సల్మ బిందు, ఏవోశివ రంజిత్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్లు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# నవంబర్ నెలాఖరులోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలి : జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## - ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్




**ఖమ్మం, (రాజధాని వార్తలు):** నవంబర్ నెలాఖరులోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌ను పరిశీలించారు. అనంతరం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల సజావుగా జరగాలని అన్నారు. ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో 28 వేల 800 చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉన్నదని, రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలను నల్ల చెరువులో విడుదల చేయడం జరిగిందని, అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 38 చెరువులలో 9.5 లక్షల చేప పిల్లలు నెలాఖరులోపు విడతల వారీగా విడుదల చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కె.రవికుమార్, ఎంపీవో శ్రీదేవి, ఫిషరీస్ మండల ఇంచార్జ్‌లు నవీన్, లక్ష్మణ్, సరిత, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు పాల్గొన్నారు.

# వందేమాతరం జాతిని జాగృతం చేసిన గీతం : ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




**కాకినాడ, (రాజధాని వార్తలు):** భారత స్వాతంత్ర్య సమరంలో దేశ ప్రజల్లో జాతి చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన గీతం "వందేమాతరం" అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. కాకినాడ సాలిపేట గర్ల్స్ హై స్కూల్‌లో వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2,000 మంది విద్యార్థినిలు సమూహగానం ద్వారా "వందేమాతరం" ఆలపించగా, ఆ దృశ్యం దేశభక్తి జ్వాలలను రగిలించింది. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ వందేమాతరం ఉద్యమ స్ఫూర్తితో ఏడాది పాటు వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం దేశవ్యాప్తంగా కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య యోధులకు ప్రేరణగా నిలిచింది. ఈ గీతం దేశమంతటా రణనినాదంలా మారి, స్వతంత్ర సమరయోధులకు మనోబలం ఇచ్చింది" అని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు 'వందేమాతరం' అనే మాటే భయపెట్టేది. ఆ గీతం భారతీయుల నోట మంత్రంలా మారింది. దానిని పలికిన వారిని జైళ్లలో వేయడం జరిగిందని గుర్తుచేశారు. వందేమాతరం గేయంలో ఉన్న శక్తి, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు కూడా ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చు శేఖర్, కాకి నాడ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఉపవిద్యా శాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి-1 తాడి గణపతి సుబ్బారావు ప్రధానోపాధ్యాయురాలు విశాలాక్షి, కౌశల్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబు, గంగరాజు, బరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులో తుమ్మల యుగంధర్



**ఖమ్మం, (రాజధాని వార్తలు):** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులో పాల్గొన్న డాక్టర్ సి తుమ్మల యుగంధర్ గారు రైతులను ఉద్దేశించి రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి ప్రోత్సాహం వస్తుందని రఘునాథ పాలెం మండలంలోని రైతులందరూ ఆయిల్ ఫామ్ పంటను వేయాల్సిందిగా కోరారు గోద్రెజ్ కర్మాగారం అతి త్వరలో ప్రారంభమవుతుందని రఘునాథ పాలెం మండలంలోని రైతులందరికీ ఇదొక మంచి సువర్ణ అవకా శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోద్రెజ్ మేనేజర్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్, రైతు సంఘం నాయకులు మరియు మండల నాయకులు రైతు సోదరులు పాల్గొన్నారు.

# నీటి తీరువా, అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టాలి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** నీటి తీరువా, భూ సమగ్ర సర్వేలపై విఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలని తహశీల్దార్ సిహెచ్ వెంకట లక్ష్మి అన్నారు. పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో రెవిన్యూ సమస్యలపై తహసిల్దార్ వెంకటలక్ష్మి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి తీరువా, భూ సమగ్ర సర్వేపై ఆమె విఆర్వో నుండి సమగ్ర సమాచారాన్ని రాబట్టారు. ఆమె మాట్లాడుతూ సత్వరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఇంకా పలు రెవెన్యూ అంశాలపై ఆమె విఆర్వోలను గ్రామాల వారీ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మండల పరిధిలోని అందరు విఆర్వోలు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan